11

# పరిశుద్ధాత్మ మరియు బాప్తిస్మం

"ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క **ఆత్మ**యందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క **ఆత్మ**ను పానము చేసినవారమైతిమి" (1 కొరింథీ. 12:13).

"యేసు బాప్తిస్మాన్ని బోధించారు" అనే పాఠంలో యోహాను 3:3-5చర్చ క్రింద నూతన జన్మలో పరిశుద్ధాత్మ యొక్క పనిని పరిశీలించాం. ఈ పఠనంలో బాప్తిస్మానికి పరిశుద్ధాత్మ అను వరానికి ఉండే సంబంధాన్ని ఆలోచన చేద్దాం.

బాప్తిస్మమందు ఒకడు నీటి మూలంగాను, ఆత్మమూలంగాను జన్మిస్తాడు (యోహాను 3:5). చనిపోయినవాడు పాపంనుండి స్వతంత్రుడై నూతన జీవితానికి వస్తాడు (రోమా 6:4-7), క్షమింపబడినవాడై (అపొ. 2:38) బాప్తిస్మమందు యేసు యొక్క సమాధి, పునరుత్థానాలలో పాలివాడైయుంటాడు (కొలస్సీ. 2:12, 13). లోకమంతట సువార్త వ్యాపిస్తుండగా, కార్యగ్రంథంలో బాప్తిస్మానికి చాలినన్ని ఉదాహరణలు యివ్వబడ్డాయి (అపొ. 2:38-47; 8:12, 35-39; మొదలైనవి).

విశ్వాసంవలనను హృదయపూర్వకంగా లోబడడంవలనను బాప్తిస్మమందు ఒకడు క్రీస్తునందు నూతన సృష్టియు (2 కొరింథీ. 5:17; గలతీ. 6:15) మరియు దేవుని బిడ్డయౌతాడు (రోమా 6:4, 17, 18; గలతీ. 3:26, 27; కొలస్సీ. 2:12, 13). ఒకడు యేసునందు విశ్వాసముంచి, తన పాపములనుండి శుద్ధీకరింపబడి, క్రొత్తగా జన్మించినవాడైనందున మరియు దేవుని కుమారుడుగా చేయబడి, అతడు పరిశుద్ధాత్మను పొందుతాడు. "తనయందు విశ్వాసముంచువారు పొందబోవు **ఆత్మ**ను గూర్చి ఆయన ఈ మాట చెప్పెనని" యోహాను వ్రాశాడు (యోహాను 7:39). "మేమును, దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని" చెప్పిన సంగతిని కూడా చదువుతాం (అపొ. 5:32ను; 1 థెస్స. 4:8తో పోల్చి చూడు). పెంతెకొస్తు దినాన తొలి సువార్త ప్రసంగాన్ని విన్న జనులతో పేతురు యిలా అన్నాడు "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొ. 2:38). పౌలు యిలా వ్రాశాడు, "మరియు మీరు కుమారులైయున్నందున - నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని **ఆత్మ**ను దేవుడు మన హృదయములలోనికి పంపెను" (గలతీ. 4:6).

"మనము దేవుని పిల్లలమని **ఆత్మ** తానే మన **ఆత్మతో** కూడ సాక్ష్యమిచ్చు చున్నాడు" (రోమా 8:16). మనము దేవుని పిల్లలమని ఆయన మన ఆత్మకు సాక్ష్యమియ్యడు, కాని మనము దేవుని పిల్లలమని మన ఆత్మతోకూడ (ఆయన) సాక్ష్యమిస్తాడు. అంటే, మనం దేవుడు "మన తండ్రి"యని చెప్పినప్పుడు, దేవుడు నిజంగా మన తండ్రియని ఆయనతోకూడ సాక్ష్యమిస్తాడు.

వారు దేవునికి చెందినట్టు హామీగా దేవుని కుమారులు పరిశుద్ధాత్మ చేత ముద్రింపబడతారు. పౌలు యిలా వ్రాశాడు, ''మీతో కూడ క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు **ఆత్మ** అను సంచకరువును అనుగ్రహించియున్నాడు'' (2 కొరింథీ. 1:21, 22). మరియు, ''మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన **ఆత్మ**చేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించు కొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ **ఆత్మ** మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు'' (ఎఫెసీ. 1:13, 14).

తనవారినిగా ముద్రించడానికి దేవుని కుమారులకు (గలతీ. 4:6) ఆత్మ అనుగ్రహింపబడింది, వారిని కుమారులనుగా చేయడానికి కాదు. ''ఎవడైనను క్రీస్తు **ఆత్మ**లేనివాడైతే వాడాయనవాడు కాడు'' (రోమా 8:9).

ఒక సాధారణమైన నియమం స్థాపించబడింది. నశించిన లోకం పరిశుద్ధాత్మను పొందనేరదు (యోహాను 14:17), విశ్వసించి విధేయులైనవారికి, దేవుని కుమారులైనవారికి ఆయన అనుగ్రహింపబడ్డాడు.

## పరిశుద్ధాత్మ అను వరం

దేవుని కుమారులకనుగ్రహింపబడిన ''పరిశుద్ధాత్మ అను వరము'' – అంతరంగమందు నివసించే ఆత్మ (1 కొరింథీ. 6:19, 20; 2 తిమోతి 1:14), ఆత్మచే అద్భుతములు చేయ శక్తిని పొందు వరము కాదు. అంతరంగమందు నివసించు ఆత్మ అను వరము క్రైస్తవ జీవితం జీవించేలా క్రైస్తవుని బలపరచుతుంది (ఎఫెసీ. 3:16). ఆ వరమును పొందినవారికి సూచకక్రియలు, మహత్కార్యాలు చేయడానికి పరిశుద్ధాత్మ వరముచేత శక్తిపొందారు (హెబ్రీ. 2:3, 4).

అపొ. 8:12–17 ఈ నియమానికి మినహాయింపేమీ కాదు:

> ... సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యోహానును వారియొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థనచేసిరి. అంతకు ముందు వారిలో ఎవని మీదను ఆయన దిగియుండలేదు, వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి. అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.

సమరయలోని జనులు బాప్తిస్మము పొందినప్పుడు, సాధారణమైన నియమాన్ని బట్టి వారు దేవుని పిల్లలుగా అంతరంగంలో నివాసం చేయు పరిశుద్ధాత్మను పొందారు; వారు వెంటనే (అద్భుతరీతిగా) ఆత్మచేత బలపరచబడలేదు. తదుపరి, అపొస్తలులు చేతులుంచడంవలన వారికి ఆయన అనుగ్రహింపబడ్డారు (అపొ. 19:5, 6తో పోల్చి చూడు).

తిమోతి ఓ వరాన్ని – ''ద్వారా'' – ''చే'' (*dia*, a Greek preposition which, when used with the genitive, means the *agency of means* by which an-

other acts) పౌలు చేతులుంచడం ద్వారా పొందాడు (2 తిమోతి 1:6). ఈ వరము ''తో'' (*meta*, a preposition which with the genitive, means "in accompaniment with") పెద్దల హస్త నిక్షేపణముతో యివ్వబడియుండవచ్చు (1 తిమోతి 4:14). మంచి కారణాన్ని బట్టి, తిమోతి ఆ వరాన్ని ఎలా పొందాడో వర్ణించడానికి రెండు విభక్తి ప్రత్యయాలను వినియోగించాడు. పౌలు యొక్క చేతులను ప్రాతినిధ్యంగా ఉపయోగించుకొని, పెద్దల హస్తాలతోపాటు, ప్రభువైన యేసు తిమోతికి వరాన్ని అనుగ్రహించారు. తిమోతికి వరం ప్రసాదించడానికి పౌలు చేతులు ప్రాతినిధ్యం వహించాయి, మరియు వరమును ఉపయోగించే పనికి తిమోతిని అప్పగించటానికి పౌలుతో పాటు, పెద్దలు కూడా తమ చేతులను తిమోతిపైనుంచారు.

## మారిన తొలి అన్యజనులు

అపొ. 10, 11ల్లో సాధారణమైన నియమానికి మినహాయింపు తొలి అన్యజనుల మార్పులో కన్పిస్తుంది. ఒక విషయాన్ని రుజువు చేయడానికిగాను ఎక్కువ మినహాయింపులు ప్రాముఖ్యంగా ఉంటాయ్. ప్రభువైన యేసు యొక్క అద్భుతాల్లో కూడా ఇది సత్యమైయుంది. మామూలు ఒక సాధారణమైన వ్యక్తి జరిగించిన కార్యాలే ఆయన చేయగలిగి ఉన్నట్టయితే, ఆయన దేవుని కుమారుడని రుజువు చేయబడేవాడు కాడు. ప్రకృతి సిద్ధమైన సామర్థ్యంతో ఒక మానవుడు చేయలేని కార్యాలను ఆయన చేసినప్పుడు, ప్రకృతి సిద్ధమైనవాటికి మించిన వాటివలన ఆయన దేవుని కుమారుడని రుజువు చేయబడ్డాడు (యోహాను 20:30, 31; అపొ. 2:22).

(మినహాయింపును) అసాధారణమైనవాటిని ఉపయోగించుకొనడంచేత, అన్యజనులను రక్షణకు అంగీకరిస్తున్నట్టున్నూ, అబ్రాహాము వారిని సమానంగా ఎంచుతున్నట్టున్నూ, అంగీకరించడానికి యూదులకు కష్టతరంగా ఉండే వాస్తవాన్ని దేవుడు రుజువు చేశారు. మామూలు పద్ధతి – బాప్తిస్మం పొందిన తరువాత అపొస్తలులు చేతులుంచడంవలన పరిశుద్ధాత్మ వరాలు అనుగ్రహింపబడడం జరిగింది – అన్యజనుల యొక్క పాపాలు క్షమింపబడినా, క్రైస్తవ సమాజంలో యూదుల్లోనుండి మారిన వారితో అన్యజనుల్లోనుండి మారిన వారికి సమానమైన అంతస్థు ఉన్నట్టు యూదుల్లోనుండి వచ్చినవారికి తగినంత రుజువు లేకపోయి ఉండవచ్చు. అసాధారణమైన దేవుని కార్యం లేకుండ, అన్యజనులు అంగీకరింపబడడం కేవలం అపొస్తలుల అనుమతి మీద ఆధారపడియుండేదే. ఆరంభంలో యూదులకు అనుగ్రహించినట్టే, నేరుగాను, మానవ ప్రాతినిధ్యం లేకుండగాను పరిశుద్ధాత్మను అనుగ్రహించడం ద్వారా, అన్యజనులకును రక్షణ దయచేసినట్టున్నూ, దేవుని పిల్లలందరు సమానమేనన్నట్టున్నూ కాలమంతటికిని దేవుడు రుజువు చేశారు. అలా ఏర్పరచుకొన్నది తానే, పేతురు కాదని దేవుడు రుజువుపరచాడు.

యెరూషలేము సంఘం తెలిపిన ఆక్షేపణకు సమాధానమిస్తూ (అపొ. 11:3), ''దేవుని అడ్డగించుటకు నేను ఏపాటివాడను?'' (అపొ. 11:17) అని సరిగా వారిని అడుగగలిగాడు. తరువాత అతడిలా అన్నాడు, ''... ఆరంభమందు అన్యజనులు నా నోట సువార్త వాక్యము విని విశ్వసించులాగున మీలో నన్ను దేవుడేర్పరచుకొనెనని మీకు తెలియును. మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్టుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారినిగూర్చి సాక్ష్యమిచ్చెను'' (అపొ. 15:7, 8). అన్యజనులు పరిశుద్ధాత్మచే బలపరచబడినట్టు అతడు

చూచినప్పుడు, దేవుని యొక్క ఎన్నికయే, ''మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్లకు ఆటంకము చేయగలడా''? అని పేతురు పలికేలా చేసింది (అపొ. 10:47). ఇట్టి ఎన్నిక చేసింది దేవుడే, నరుడు కాదనే చాలినంత రుజువు చేయబడింది. తన చట్టానికి దేవుడు మాత్రమే మినహాయింపులు చేయగలడు, అలాటి మినహాయింపు దేవుడు కార్యం జరిగిస్తున్నట్టు రుజువు చేస్తుంది.

ఫ్రెడెరిక్ డేల్ బర్నర్ పేతురు మాటలను గుర్తించిన విధానం గమనార్హం: ఆరంభమందు మన మీదికి దిగిన ప్రకారము ''పరిశుద్ధాత్మ కొర్నేలీ యింటిమీదను'' దిగెనని అతడు నొక్కి పలికాడు (15 వ.). ఈ రిమార్కు ప్రాముఖ్యమైనది. ''ప్రతివారి మీద ఎల్లవేళలా ఎలా జరుగుతుందో''[1] అలాగే పరిశుద్ధాత్మ కొర్నేలీ యింటి మీదికిని వచ్చెనని పేతురు అనలేదు.

తరువాత బర్నర్ యిలా అన్నాడు: యూదులను అన్యజనులను సంఘంలోనికి తెచ్చే ఆరంభ సమయంలోనే ''పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందారనే'' ప్రయోగం తటస్థించిందిగాని, అక్షరార్థంగా చెప్పాలంటే, అది కార్యగ్రంథం – ''కొనసాగే సంఘానికి అనుగ్రహింపబడిన సిద్ధాంతం కాదు.''[2]

పెంతెకొస్తు దినాన అపొస్తలులను, మరియు కొర్నేలీ, తన కుటుంబంతోను… అన్యజనులగు తన స్నేహితులును పొందిన పరిశుద్ధాత్మ బాప్తిస్మం అనే రెండు సంఘటనలను కార్యగ్రంథం వర్ణిస్తుంది. –పౌలు కూడా పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందియుండవచ్చు. మనుష్యులవలనగాక యేసుక్రీస్తు ద్వారా అపొస్తలుడుగా చేయబడినట్టు అతడు తెలిపాడు (గలతీ. 1:1). మానవ ప్రాతినిధ్యంవలన అతడు అపొస్తలుడుగా ఉండేలా శక్తి పొందియున్నట్టయితే, అతడు మనుష్యులవలననే అపొస్తలుడుగా చేయబడి ఉంటాడు; మానవ ప్రాతినిధ్యంవలన తనకు అపొస్తలత్వం లభించలేదని అతడు తెలిపియుండగా, పరిశుద్ధాత్మచే బాప్తిస్మం యిచ్చి, ప్రభువైన యేసే అతని బలపరచినట్టు మనం (భావించాలి) ఊహించాలి.

అన్యజనులైతే దేవుని పిల్లలు కాకమునుపే, అపొస్తలులు చేతులుంచ నిమిత్తం లేకుండగానే (సాధారణమైన నియమానికి మినహాయింపుగా) పరిశుద్ధాత్మచే బలపరచబడ్డారు; అయినా, బాప్తిస్మం పొంది దేవుని పిల్లలయ్యేంతవరకు వారి అంతరంగంలో పరిశుద్ధాత్మ నివసిస్తున్నట్టు ఎట్టి సూచనయులేదు. పరిశుద్ధాత్మ అను వరం పొందడానికి సాధారణమైన సూత్రం – మారుమనస్సు, బాప్తిస్మం, పాపక్షమాపణ తరువాతనే (అపొ. 2:38) వారికి వర్తిస్తోంది – (అంటే) కార్యగ్రంథంలో ''పరిశుద్ధాత్మ అను వరము'' ప్రస్తావించబడని మార్పులకు వర్తించినట్టే (అపొ. 8:35–39; 16:15, 33; 18:8). పరిశుద్ధాత్మ బాప్తిస్మమనే రెండు సంఘటనల్లో తప్ప, పరిశుద్ధాత్మను పొందినట్టు దాఖలు చేయబడ్డవి అపొస్తలులు చేతులుంచినవి మాత్రమే (అపొ. 8:14–17; 19:5, 6; 2 తిమోతి 1:6).

## పరిశుద్ధాత్మ, మార్పు

కార్యగ్రంథంలో, ఒక పాపిని మార్చడంలో పరిశుద్ధాత్మ నేరుగా వానిమీద పని చేసినట్టు చెప్పబడలేదు. లేఖనం వ్రాయబడని కాలంలో, పరిశుద్ధాత్మచే సర్వ సత్యంలోనికి నడిపింప బడవలసిన అవసరతలో (ఎఫెసీ. 3:3–5) ఆయన వర్తమానికుని ద్వారా పని చేశాడు. ఒప్పింపజేసే పరిశుద్ధాత్మ పని (యోహాను 16:7–11), దేవుని వాక్య ప్రాతినిధ్యం ద్వారా జరిగింది (యోహాను 6:63; అపొ. 2:37; 11:14; 24:25). పరిశుద్ధాత్మ నేరుగా క్రియ చేయడంవలన గాక, ఈ

వాక్యమే వారి విశ్వాసానికి ఆధారమైయుంది (యోహాను 17:20; అపొ. 17:11, 12; రోమా 10:17).

జనులను దేవుని కుమారులనుగా చేయడానికి గాని, లేదా విశ్వాసానికో విధేయతకో నడిపించడానికి గాని పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడలేదు (గలతీ. 4:6). దేవుని కుమారులైన వారికి ఆయన అనుగ్రహింపబడ్డాడు. అంటే, దేవుని వాక్యమూలంగా జన్మించినవారికి (1 పేతురు 1:23), విశ్వసించి (యోహాను 7:39), విధేయులైన వారికి ఆయన అనుగ్రహింపబడ్డాడు (అపొ. 5:32).

తాను దేవుని వాక్యాన్ని అంగీకరించేలా పరిశుద్ధాత్మ వచ్చి పాపి హృదయాన్ని తెరవాలని కొందరు వక్కాణించారు. అలాటి వాదాన్ని అన్యజనులలోని తొలి మార్పు స్పష్టంగా నిరాకరిస్తుంది. ఆత్మ రాకముందే వారి హృదయాలు తెరువబడి ఉన్నాయ్. ఎలాగంటే, వారు పేతురుతో యిలా అన్నారు, ''... ప్రభువు నీకు ఆజ్ఞాపించిన వన్నియు వినుటకై యిప్పుడు మేమందరము దేవుని యెదుట ఇక్కడ కూడియున్నామని చెప్పెను'' (అపొ. 10:33). ఆత్మ యొక్క ప్రతినిధిగా వాక్యం ద్వారా ఒక హృదయం తెరువబడవచ్చునుగాని, వాక్యాన్ని హృదయంలోనికి చొరబడనిచ్చేది మానవ బాధ్యతయై ఉంటుంది (లూకా 8:15). పరిశుద్ధాత్మ వర్తమానికునికి వర్తమానమిచ్చాడు గాని, నశించిన వారి హృదయంలో విశ్వాసాన్ని నెలకొల్పేలా నేరుగా పని చేయలేదు. పరిశుద్ధాత్మ నేరుగా క్రియ చేసిన దానికంటే, వర్తమానం ద్వారా విశ్వాసం వస్తుంది (రోమా 10:17). లోకం పరిశుద్ధాత్మను పొందనేరదు (యోహాను 14:17), విశ్వసించి (యోహాను 7:39), విధేయులైన (అపొ. 5:32) వారు పొందారు గనుక వారు దేవుని పిల్లలైయున్నారు (గలతీ. 4:6).

ఉద్వేగంతో కూడిన అనుభవాలతో పరిశుద్ధాత్మ పనిని బైబిలు ఏ సందర్భంలోనూ సమానంగా ఎంచలేదు. పరిశుద్ధాత్మ యెడల అలాటి వైఖరి, నమ్మదగని, ఆధారంలేని (సామెతలు 28:26), చంచల బుద్ధిగల మానవ ఉద్వేగాల (యిర్మీయా 17:9) మీద కట్టబడుతుంది.

బాప్తిస్మం పొందినప్పుడు ఎలాటి అనుభూతినీ అనుభవించనందున కొందరు బాప్తిస్మం యొక్క అవసరతను తగ్గించారు, బాప్తిస్మానికి ముందే అనుభూతి పొందినట్టు భావించినందున, వారు బాప్తిస్మం పొందకుండగనే రక్షింపబడినట్టు భావించారు. బాప్తిస్మం ఉద్రేకపూరితమైన అనుభూతిని కలిగించకపోయినా, ఆనందించడానికి కారణాన్ని అది ఒకనికి ప్రసాదిస్తుంది (అపొ. 8:39; 16:33, 34). తన పాపాలు యేసుక్రీస్తునందలి విశ్వాసంవలన క్షమించబడినందున ఆనందం ప్రాప్తిస్తుంది.

వివాహోత్సవంలో ఉద్వేగాలను, బాప్తిస్మాన్నీ పోల్చవచ్చు. ఉత్సవానికి ముందు, ఉత్సవ సమయంలోను, ఆ తరువాత ఉండే ఉద్వేగాలు వివాహాన్ని ముద్రించవు. పెండ్లి కుమార్తెకు పెండ్లి కుమారునికి ఒకరి యెడల మరొకరికి ఉండే భావాలను ఆ ఉత్సవమే మార్చకపోవచ్చు, గాని ఆనందించడానికి అది తప్పక కారణమైయుంటుంది. నిశ్చయమైన భావాలు లేకుండ, వివాహపు అవసరతలను నెరవేర్చడం వివాహాన్ని చట్టబద్ధం చేయడమౌతుంది.

అలాగే, ఆనందించడానికి బాప్తిస్మం హేతువౌతుంది, కాని ఒకని రక్షణను నిశ్చయం చేయడానికిగాను పరిశుద్ధాత్మ ఉద్రేకపూరితమైన అనుభూతిని హృదయంలో కలిగిస్తుందని బైబిల్లో ఎక్కడా రికార్డు చేసిన సంఘటనలేదు. రక్షణ, హృదయ పూర్వకంగా లోబడినదానికి (రోమా 6:17, 18; హెబ్రీ. 5:9), ప్రతిఫలమే గాని, పరిశుద్ధాత్మ నేరుగా హృదయంలో క్రియ చేసినదానికి ప్రతిఫలం కాదు.

## ముగింపు

విశ్వసించి, విధేయులైన దేవుని పిల్లలకు పరిశుద్ధాత్మ అనుగ్రహించబడడం జరిగింది. నశించినవారిని దేవుని పిల్లలుగా చేయడానికి ఆయన అనుగ్రహింపబడలేదు. తన జీవితాన్ని సరిదిద్దుకోడానికి ఎవని విశ్వాసం వానిని కదిలించిందో, పాపాలను కడిగివేసికొనడానికి బాప్తిస్మం పొంది ఎవడు యేసునకు సమర్పించుకున్నాడో వాని హృదయంలోనికి ఆయన ప్రవేశించాడు.

యథార్థ హృదయాలు కలిగియు నశించియున్నవారు వాక్యం ద్వారా సంధింపబడ్డారు (లూకా 8:15), అయితే హృదయాలను మూసికొన్నవారు వాక్యాన్ని నిరాకరించారు (మత్తయి 13:15). దాన్ని తెరుచునట్టు పాపి యొక్క హృదయం మీద పరిశుద్ధాత్మ నేరుగా పని చేయడు; దానికి బదులు, వాక్యానికి తెరిచిన హృదయంలో ఆయన ప్రవేశిస్తాడు, దేవుని వాక్యానికి విధేయతవలన అది కడుగబడుతుంది (1 పేతురు 1:22; అపొ. 2:38). వర్తమానం ద్వారా వస్తుందే గాని, పరిశుద్ధాత్మ నేరుగా క్రియ చేయడంవలన కాదు.

సూచనలు

[1]Frederick Dale Bruner, *A Theology of the Holy Spirit* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), 194. [2]Ibid., 195.